విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 25 జనవరి 2025 | 8 పేజీలు

ప్రభుత్వ శాఖల్లో...

ఉద్యోగాలు భర్తీ చేయండి

- శ్రీ సిటీలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి
- ఏఐవైఎఫ్ మహాసభలో వక్తల డిమాండ్

- వార్త మెయిన్‌లో

దేశవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేసి యువతకు ఉపాధి కల్పించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు డిమాండు చేశారు. ఉద్యోగం, ఉపాధి లేక దేశంలో నిరుద్యోగ సమస్య రికార్డు స్థాయిలో పెరుగుతోందన్నారు. అఖిలభారత యువజన సమాఖ్య తిరుపతి జిల్లా రెండవ మహాసభలు శుక్రవారం శ్రీకాళహస్తిలో ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా పట్టణంలోని గాంధీ వీధి నుంచి అంబేద్కర్ భవన్ కు వందలాది మంది యువజన కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించారు.

.... క్షేత్ర స్థాయిలో ప్రజలకు ....

మెరుగైన వైద్య సేవలు అందించండి

- సబ్ సెంటర్ల పనితీరు బాగుండాలి
- వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వద్దు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీర పాండియన్

2లో

శ్రీవారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శుక్రవారం ఉదయం విఐపి విరామ సమయంలో నూతన జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టడానికి ముందు ఎస్పి హర్షవర్ధన్ రాజు దంపతులు ముందుగా స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ అధికారులు స్వాగతం పలికి రంగనాయక మండపంలో స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

జిల్లాను వరించిన అవార్డులు

ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్ వెంకటేశ్వర్

ఉత్తమ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ ఎస్పీగా తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: ఈ నెల జనవరి25 న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్, వెంకటేశ్వర్ ఎంపికయ్యారు. ఉత్తమ ఎలక్ట్రోరల్ ప్రాక్టీసెస్ అవార్డులు - 2024 క్రింద ఈ పురస్కారం వారిని వరించింది. జిల్లా కలెక్టర్‌తో పాటుగా జిల్లా ఎస్పి వి. హర్షవర్ధన్ రాజు కూడా ఉత్తమ ఎస్పీగా ఉత్తమ ఎలక్ట్రోరల్ ప్రాక్టీసెస్ అవార్డులు 2024 కింద ఎంపిక అయ్యారు. వీరితో పాటుగా 122-వెంకటగిరి అసెంబ్లీ నియోజక వర్గ ఈఆర్ఓ బి.సుధారాణి ఉత్తమ ఈఆర్ఓ గా, తిరుపతి అర్బన్ తహసిల్దార్ భాగ్యలక్ష్మి 167- తిరుపతి నియోజవర్గం ఉత్తమ ఏఈఆర్ఓ గా, తిరుపతి నుండి బిఎల్వో ఆర్.జ్యోతి, సత్యవేడు నుంచి ఎస్.పార్వతి ఉత్తమ బిఎల్వో లుగా పురస్కారాలను అందుకోనున్నారు. వీరికి శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో ఉత్తమ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ పురస్కారాలు- 2024 ప్రదాన కార్యక్రమం జరుగనుంది.

వీధివిక్రయదారులపై రౌడీ మూకల దౌర్జన్యాన్ని అరికట్టండి

సిపిఐ ఆధ్వర్యంలో నిరసన - పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు

విశాలాంధ్ర-తిరుపతి: గాంధీ పురం నుండి మహిళా యూనివర్సిటీకి వెళ్ళు మార్గంలో ఉన్న వీధివిక్రయదారులపై కొంతమంది అధికార పార్టీ రౌడీ మూకలు దౌర్జన్యానికి దిగడం జరిగింది. వందలాది మందిని పిలిపించి చంపేస్తా మంటూ పోలీసుల సమక్షంలోనే బెదిరించడం పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడానికి నిరసనగా సిపిఐ ఆధ్వ ర్యంలో ఉదయం 10:30 గంటల నుండి 11:30 గంటల పాటు ఒక గంట పాటు నిరసన కార్యక్రమాన్ని సర్కిల్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా

2లో

రథసప్తమికి ఏర్పాట్లు పూర్తిచేయండి

- టిటిడి ఈవో

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : ఫిబ్రవరి 04న తిరుమలలో మినీ బ్రహ్మోత్సవం తరహాలో జరగనున్న రథసప్తమి ఏర్పాట్లను సకాల ంలో పూర్తి చేయాలని టీటీడీ ఈవో జె.శ్యామ లరావు అధికారులను ఆదేశిం చారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో శు క్ర వారం అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరిలతో కలిసి వివిధ విభాగాల అది.కారులతో ఏర్పాట్లపై

2

మెడలోతు నీటిలో...

కడసారి కష్టాలు

- వార్త 8లో

రౌడీ మూకల దౌర్జన్యాన్ని అరికట్టండి

(మొదటి పేజీ తరువాయి) సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణలు మాట్లాడుతూ వీది విక్రయదారుల పై అధికార పార్టీ రౌడీ మూకలు దాడి చేయడం అడ్డువచ్చిన నాయ కులను దుర్భాషలాడటం ప్రజాస్వా మ్యాన్ని కాపాడవలసిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం క్షమించరానిదని అధికార పార్టీ నాయకులకే కాకిల అండగా ఉంటుందన్న విషయం వాస్తవమని నిన్నటి ఘటన రుజువు చేస్తుందని ఇది సరైనది కాదని ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత చట్టాన్ని కాపాడవలసిన బాధ్యత పేదలకు అండగా ఉండవలసిన బాధ్యత పోలీసులపై ఉందని అధికార పార్టీ నాయకుల కను సన్నలలో పోలీసులు వ్యవహరించడం సరైనది కాదని క్షమించరానిదని ఆయనన్నారు. ఇలాంటి ఘటనలు తిరుపతిలో ముందు ఎన్నడు జరగలేదని ఇంత దౌర్జన్యం ఇంత దుర్మార్గంగా వ్యవహరించడం సరైంది కాదని భూ కబ్జాల్లోనూ ప్రభుత్వ భూముల ఆక్రమణ లోను ఇలాంటి ఘటనలు తిరుపతిలో జరిగాయని చిన్న వ్యాపారస్తులు వీధి విక్రయదారుల పైన వందలాది మంది రౌడీ మూకలు నానా దుర్భాషలాడుతూ పోలీసుల సమక్షంలో సవాళ్లు చేస్తుంటే చంపేస్తామని బెదిరిస్తుంటే అండగా నిలబడవలసిన పోలీసులు వెళ్లిపోవడం చాలా బాధ కలిగిస్తుందని పేదలకు అండగా కార్మికులకు అండగా చిరు వ్యాపారస్తులకు అండగా ఎర్రజెండా ఎప్పుడు నిలబడుతుందని కేసులకు భయపడదని రౌడీయిజానికి భయపడ ్దని పేదలకు అండగా ఎర్రజెండా నిలుస్తుందని అందుకే ఈ నిరసన కార్యక్రమానికి సిపిఐ పూనుకోవడం జరిగిందని వారు అన్నారు.మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకునవలసిన బాధ్యత పోలీసులపై ఉందని తిరుపతి జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరిస్తున్న హర్షవర్ధన్ రాజు గతంలో ఇక్కడ పనిచేశారని చాలా నిజాయితీగా నీతి వైపు న్యాయం వైపు ధర్మం వైపు నిలబడి అధికార పార్టీ నాయకులను సైతం లెక్కచేయకుండా న్యాయం వైపు నిలబడ్డ చరిత్ర ఎస్పీ కి ఉందని. రేపు ఎల్లుండితో ఎస్పీ గారిని కలిసి సమస్యలను వివరిస్తామని తిరుపతిలో జరుగుతున్న చిరు వ్యాపారులపై రౌడీ మూకల దౌర్జన్యాలను వివరిస్తామని కార్మికులకు చిరు వ్యాపారులకు అండగా పోలీసులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతాము అని వారు అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్ అధ్యక్షత వహించగా ఉదయ్ కుమార్ నదియా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి కేవైరాజా శివకుమార్ శ్రీరాములు శివ వైఎస్ మనీ ఏపీ బాల రైల్వే బాల మంజుల మహేంద్ర పద్మనాభరెడ్డి రవి అల్లా బకస్ వెంకటేష్ సురేష్ ప్రమీల మంజుల కవిత పద్మ రాజశేఖర్ శ్రీనివాసులు బాలాజీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించండి

విశాలాంధ్ర -చిత్తూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టిందని, క్షేత్ర స్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ జి. వీరపాం డియన్ తెలిపారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలసి మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలు అమలు, వ్యాధి నిరోధక కార్యక్రమాలు, ఆసుపత్రి భవన నిర్మాణ నాణ్యత, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్, ఆయుష్మాన్ భారత్ హెల్త్ రికార్డ్స్, తదితర అంశాల పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ మాట్లా డుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక మొత్తంలో నిధులకు ఖర్చు పెడుతున్నదని, క్షేత్ర స్థాయిలో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడానికి అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. జిల్లా అధికారులు సిబ్బంది పని తీరు ను నిరంతరం పర్యవేక్షించాల న్నారు.ప్రజలకు వైద్య సేవలు అందించడంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రులకు వస్తున్న వ్యాధిగ్రస్తులకు సంబంధించి ఓపి రిజిష్టర్ ను సక్రమంగానిర్వహించాలన్నారు.ప్రతి వ్యక్తికి సంబంధించి వైద్య సేవల కోసం ఆబా కార్డు ను ప్రభుత్వం అందిస్తున్నదని, వంద శాతం రిజిష్ట్రేషన్ లు చేయాలని సూచించారు. మహిళ గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం అయిన తరువాత వరకు తల్లి మరియు బిడ్డ ఆరోగ్య పరిస్థితుల పై ఆశా లు, ఏఎన్ఎం ల నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు.. ప్రతిరోజు వైద్యాధికారులు క్రింది స్థాయి సిబ్బంది అయినా ఎమ్మెల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశ, సూపర్వైజర్ తో ప్రతిరోజు అన్ని కార్యక్రమాలను సమీక్షించాలని, ఎఫ్డిపికి వెళ్ళినప్పుడు అక్కడే ఆ గ్రామ పంచాయతీకి సంబంధించిన అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల విషయాలను సమీక్షించి రెక్టిపై చేసుకోవాలని, పనితీరు మెరుగుపరుచుకునే విధానాన్నిఅనుసరించేలా ఉండాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సబ్ సెంటర్లు పీహెచ్ సి లలో చిన్నపాటి మరమ్మత్తులను ప్రత్యేక డ్రైవ్ పెట్టి పూర్తి చేసుకోవాలని డిఎం అండ్ హెచ్ ఓ ను ఆదేశించారు.జిల్లా లో పరిస్థితులను బట్టి ఏ ప్రాంతాలలో ఏ మందులు ఎక్కువ అవసరమో అందుకు అనుగుణంగా మందుల నిల్వలను ఉంచుకొనేలా ఏజెన్సీ వాళ్ళు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆస్పత్రు లలో పరికరాల నిర్వహణ ను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఆసుపత్రుల నుండి బయో మెడికల్ వేస్ట్ ను పక్కాగా సేకరించి డిస్ పోజ్ చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 459 మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ లు లు, 540 ఏఎన్ఎం లు, 1526 ఆశా లు ఉన్నారని, విద్యార్థులకు కంటి పరీక్షల నిర్వహణలో భాగంగా 76,629 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి 3,500 మందికి కంటి సమస్యలు గుర్తించి కళ్లజోళ్లు పంపిణీ చేయడమైనదని జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ కు వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, డిఎం అండ్ హెచ్ ఓ సుధారాణి, డి సి హెచ్ ఎస్ ప్రభావతి, పి ఆర్ ఎస్ ఈ చంద్ర శేఖర్ రెడ్డి,ఎన్ టి ఆర్ వైద్య సేవ కొ ఆర్డినేటర్ సుదర్శన్, డి ఐ ఓ హనుమంత రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రథసప్తమికి ఏర్పాట్లు పూర్తిచేయండి

(మొదటి పేజీ తరువాయి) సమా వేశం నిర్వహిం చారు.భక్తులు గ్యాలరీలోకి ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని అధికా రులకు ఈవో సూచించారు. గ్యాలరీలలో ఉండే భక్తులకు సకాలంలో అన్నప్రసాదాలు, తాగునీరు అందించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రత, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. అనంతరం అధికా రులతో కలిసి నాలుగు మాడ వీధుల్లో ఏర్పాట్లను టిటిడి ఈవో పరిశీలించారు. (కొన్ని ముఖ్యాంశాలు) రథసప్తమి రోజున ఉదయం నుండి సాయంత్రం వరకు ఏడు వాహనాలపైశ్రీ మలయప్ప స్వామి వారు ఊరేగుతూ భక్తులను ఆశీర్వదించ నున్నారు. ప్రతి సంవత్సరం శుక్ల పక్ష సప్తమి తిథిలో సూర్య జయంతి సందర్భంగా తిరుమలలో రథస ప్తమిని ఘనంగా నిర్వహిస్తారు.(వాహనం వివరాలు) ఉ. 5.30 - 8 గం.ల వరకు (సూర్యోదయం 6.44) - సూర్య ప్రభ వాహనంఉ. 9 - 10 గంటల వరకు- చిన్న శేష వాహనం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు - గరుడ వాహనంమధ్యాహ్నం 1 నుండి 2 గంటల వరకు - హనుమంత వాహనంమధ్యాహ్నం 2 నుండి 3 గంటల వరకు - చక్రస్నానం సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు - కల్పవృక్ష వాహనం సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు - సర్వభూపాల వాహనంరాత్రి 8 నుంచి 9 గంటల వరకు - చంద్రప్రభ వాహనం రథసప్తమి సందర్భంగా పలు సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు :అష్టదళ పాద పద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మో త్సవం, సహస్ర దీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.ఎన్.ఆర్.ఐలు, చంటి బిడ్డల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, వికలాంగుల ప్రివిలేజ్ దర్శనాలను రద్దు చేశారు.తిరుపతిలో ఫిబ్రవరి 3 - 5 వరకు స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు జారీ చేయబడవుప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపి బ్రేక్ దర్శనాలను రద్దు చేశారు.

గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర -తిరుపతి: తిరుపతి లోని పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు ఈ నెల 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను నగరపాలక సంస్థ కమిషనర్, తుడ ఉపా ధ్యక్షులు ఎన్.మౌర్య శుక్రవారం ఉదయం పరిశీలించారు. నగరపా లక సంస్థ, తుడ సంయుక్తంగా పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న ఏర్పాట్లు అన్ని పక్కగా చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే అన్ని ప్రాంతాల్లో పారిశుధ్య పనులు బాగా చేయాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ ను ఆదేశించారు. పెరేడ్ గ్రౌండ్ కు వచ్చే అధికారులు, సిబ్బందికి, ప్రజలకు ఇబ్బం దులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. కమిషనర్ వెంట తుడ, నగరపాలక సంస్థ సూపరింటెం డెంట్ ఇంజినీర్లు కృష్ణారెడ్డి, శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, తుడ ఈ.ఈ. రవీంద్ర, డి.ఈ. మహేష్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం తెలుగుగంగ కాలనీలో గల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజశేఖర్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీయస్సీ విద్యార్థులకు కంప్యూ టరు సైన్సు బోధించడానికి ఎమ్మెస్సీ (కంప్యూటర్ సైన్స్) లేదా ఎమ్మెస్సీ (ఐటీ) లేదా ఎంటెక్ (కంప్యూటరు సైన్స్/ఐటీ) చదివిన వారు దరఖాస్తుకు అర్హులన్నారు. పీహెచ్ డీ, యూజీసీ నెట్ చేసిన వారికి ప్రాధాన్యత ఇస్తామని రాజశేఖర్ తెలిపారు. ఆసక్తి కలిగి అర్హులైన అభ్యర్థులు వచ్చే నెల 1వ తేదీ ఉదయం గంటలకు కళాశాలలో జరిగే ఇంటర్వ్యూలకు సర్టిఫికెట్లతో హాజరు కావాలని ప్రిన్సిపాల్ రాజశేఖర్ కోరారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో

రాజ్యాంగ పరిషత్తు సమావేశాల ప్రదర్శన

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మాదిరి రాజ్యాంగ పరిషత్ సమావే శాలు ప్రదర్శన శుక్రవారం నిర్వహిం చారు. పాఠశాల ప్రధానో పాధ్యా యులు భారతి ఆధ్వర్యంలో విద్యార్థు లతో రాజ్యాంగ పరిషత్తు సమావేశాల ప్రదర్శన జరిగింది.ఇందులో భాగంగా రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు,సభ్యుల ఎన్నిక,అధ్యక్షులు ఎన్నిక, డ్రాఫ్ట్ కమిటీ సభ్యుల ఎన్నిక విధానాలను విద్యార్థులు వారి ప్రదర్శన ద్వారా ద్వారా ఆనాటి రాజ్యాంగ పరిస్థితిని అర్థమయ్యేలాగా చూపడం జరిగింది. ఈనేపథ్యంలో విద్యార్థిని విద్యార్థులు రాజ్యాంగ పరిషత్తు సభ్యుల వేషధారణలో భాగంగా రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షులు బాబురాజేంద్రప్రసాద్గా తొమ్మిదవ తరగతి విద్యార్థి హేమప్రియ,వైస్ ప్రెసిడెంట్ హెచ్ .సి.ముఖర్జీగా అంకితగ్రేసు, అంబేద్కర్గా పి.గిరిధర్ రెడ్డి,వల్లభాయ్పటేల్గా సుజన్కుమార్ నెహ్రూగా భరత్ కుమార్ పాల్గొన్నారు.దీంతోపాటు ఈ కార్యక్రమంలో వివిధ పాతదారులుగా దుర్గాబాయి దేశముక్,విజయలక్ష్మి పండిట్,ఎన్జీరంగా మొదలగు వేషధారణలో విద్యార్థులు రావడం జరిగింది. రాజ్యాంగ పరిషత్తులో సభ్యుల ఎన్నికలు ఎలా జరుగుతోంది అన్న విషయాలను వివరించారు. రాజ్యాంగ పరిషత్ అధ్యక్షులు డ్రాఫ్ట్ కమిటీ సభ్యులు కలిసి 1935 భారత చార్టర్ చట్టంలోని అంశాలు వివిధ దేశాలలోని అధికరణలు ప్రకరణలు చర్చించి భారతీయ ప్రజలకు పరిస్థితులకు సరిపడా అంశాలను అధికరణలు ప్రకరణలుగా స్వీకరించడం,వాటికి సంబంధించిన సవరణలు చర్చించడం అనే అంశాలు రాజ్యాంగ పరిషత్తు చర్చలను ప్రత్యక్షంగా చూస్తున్నామనే భావన కలిగించింది.విద్యార్థిని విద్యార్థులు వారి వారి పాత్రలో అద్భుతంగా ప్రదర్శించడము విశేషం.1946 డిసెంబర్ 9 నుండి 1950 జనవరి 24 వరకు జరిగిన రాజ్యాంగ సమావేశాలలో రాజ్యాంగంలోని నిబంధనలు రాజ్యాంగ సభ్యులు తమ రాజ్యాంగ సవరణలు కొత్త నిబంధనలు చేర్చుట గురించి చర్చించారు.ఈ రాజ్యాంగ పరిషత్ సమావేశంలో జాతీయ జెండా ,జాతీయ గీతం ప్రాథమిక హక్కులు మొదలైన అంశాలను ఆమోదించారు.ఈ కార్యక్రమాన్ని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,జనార్ధన్ కలిసి నిర్వహించారు .

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక

భారతీయ భాషలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వ ర్యంలోని భారతీయ భాషా సంఘం,జాతీయ సంస్కృత విశ్వవిద్యాల యం, అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్సిక మహా సంఘం సంయుక్త ఆధ్వ ర్యంలో శుక్రవారం తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాల యంలో భారతీయ భాషా సంఘం అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును ఐజరు డైరెక్టర్ ప్రొఫెసర్ సంతను భట్టాచార్య ప్రారంభించారు.ఈ సదస్సుకు అధ్యక్షులుగా ఏబి ఆర్ ఎస్ ఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ వై వి రామిరెడ్డి,ముఖ్య అతిథిగా ఏబిఆర్ఎస్ఎం జాతీయ సహ సంఘటన కార్యదర్శి గుంత లక్ష్మణ్,ముఖ్య వక్తగా వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ రాణి సదాశివమూర్తి , హాజరు కాగా అతిథులుగా జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కృష్ణమూర్తి,శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ సిహెచ్ అప్పారావు, శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఉమా సదస్సు డైరెక్టర్ ప్రొఫెసర్ గణపతి బట్, కన్వీనర్ డాక్టర్ బుల్టిదాస్, కో కన్వీనర్ డాక్టర్ కుమార్ విశ్వవిద్యాలయం పిఆర్ఓ ప్రొఫెసర్ రమేష్, ప్రొఫెసర్ రాజశేఖర్ ,డాక్టర్ చందూలాల్, ఆచార్య సత్యనారాయణ, దేశవ్యాప్తంగా వివిధ విశ్వ విద్యాలయాలలో,డిగ్రీ కళాశాలలో,ఇతర ఉన్నత విద్యాసంస్థల్లో పనిచేస్తున్న దాదాపు 300 మంది పాల్గొ న్నారు.ఈ సందర్భంగా జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ భారతీయ భాషలు భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని ఒక భాష నుంచి ఇంకొక భాషకి అనుసంధానం ఉందని అన్నారు. ఐజర్ డైరెక్టర్ ప్రొఫెసర్ భట్టాచార్య మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో పురోగతి సాధిస్తున్నటువంటి జపాన్ ,జర్మనీ, చైనా, ఫ్రాన్స్ వంటి దేశాలలో మాతృభాషలోనే నేటికీ విద్యాబోధన జరుగుతుందని కావున మాతృభాషలోనే విద్యాభ్యాసము ఎంతో అవసరం అని తెలిపారు. ఏబిఆర్ఎస్ఎం జాతీయ సహ సంఘటన కార్యదర్శి గుంతా లక్ష్మణ్ మాట్లాడుతూ భారతదేశంలో అనేక భాషలు ఉన్నప్పటికీ వీటన్నిటికీ మూలముగా సంస్కృత భాష ఉందని అనాది నుంచి కూడా భారత దేశంలో వివిధ భాషల మధ్య అనుసంధానం ఉందని భారతదేశం విశ్వ గురువుగా కావాలంటే వికసిత భారత సాధించాలంటే మాతృభాష కి ప్రాముఖ్యత ఇవ్వాల్సి ఉంటుందన్నారు.ముఖ్య వక్తగా విచ్చేసిన ప్రొఫెసర్ రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ భారతదేశంలో దాదాపు దాదాపు 2000 భాషలు ఉన్నాయని అయితే వీటిలో 590 భాషలు ఇప్పటికే మనుగడలో ఉన్నాయని వీటిలో అనేక భాషలకు మాండలీకాలు ఉన్నాయని ప్రపంచంలో అతి పురాతనమైనటువంటి భాష సంస్కృతమేనని అన్నారు. శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అప్పారావు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానంలో మాతృభాషకు ఎంతో ప్రాముఖ్యతను ఇచ్చారని తద్వారా విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో కష్టతరమైన విషయాలను సులువుగా అర్థం చేసుకోగలరని పేర్కొన్నారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఉమా మాట్లాడుతూ ఏ భాష కైనా మూలం స్త్రీలేనని తమకు తెలిసిన భాషలలో విషయాన్ని సరళంగాను సులువు గాను తెలియజేయగలరని భారతదేశంలో అనాది నుంచి కూడా భాషల మనుగడ స్త్రీల మీదనే ఆధారపడి ఉందన్నారు.

మహిళలు ఉన్నత చదువులు చదువుకొని దేశాభివృద్ధికి తోడ్పడాలి

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ఉన్నత చదువులు చదువుకొని దేశ అభివృద్ధికి తోడ్పడాలని తిరుపతి నగరం ఆర్ ఎస్ మాడ వీధులలోని మునిసిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రేవతి అన్నారు. శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవం,అంతర్జాతీయ విద్య దినోత్సవం సందర్భంగా తిరుపతి నగరం ఆర్ ఎస్ మాడవీధిలోని మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో గిరిజన నవ సమాజ్ విద్యార్థి విభాగం ఆధర్వంలో అవగాహన సదస్సు నిర్వహించారు.స్కూల్ ప్రధానోపాధ్యాయులు రేవతి మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చగల అత్యంత శక్తివం తమైన ఆయుధం విద్యకు మాత్రమే ఉందన్నారు.సమాజంలో మహి ళల హోదా, సమాన విద్య, ప్రాథమిక స్వేచ్ఛ ప్రాధాన్యత గురించి తెలిపారు.ఈ సందర్భంగా గిరిజన నవ సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శంకర్ నాయక్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం 2008వ సంవత్సరం నుంచి బాలికల సంక్షేమం కోసం సమాన హక్కులు లింగ వివక్షత మార్పు కోసం ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలిక దినోత్సవం జరుపుకుంటారని, బాల్య వివాహాలు అరికట్టడా నికి,వారి హక్కులను కాపాడడానికి, రక్షణ కోసం ఆడపిల్ల పుట్టుక పట్ల తల్లిదండ్రుల ఆలోచన ధోరణి మార్పు కోసం జాతీయ బాలిక దినోత్సవ ప్రత్యేకత అని అన్నారు. పదవ తరగతి 45మంది విద్యా ర్థులకు బిట్ బ్యాంక్, స్టడీ మెటీరి యల్ పంపిణీ చేశారు.ఈ కార్యక్ర మంలో స్కూల్ ఉపాధ్యాయురాలు కవిత, వాణి, శ్రీ లేఖ,బాలు, చౌదరి బాబు,గిరిజన నవ సమాజ్ విద్యార్థి విభాగం నాయకులు బాలు నాయక్,సురేంద్ర పాల్గొన్నారు.

లింగ సమానత్వాన్ని పెంపొందించడానికే బాలికల దినోత్సవం

- బాలికల దినోత్సవ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుజాత

విశాలాంధ్ర-సత్యవేడు: సమాజంలో లింగ సమానత్వాన్ని పెంపొందించడానికి వీలుగా జాతీయ బాలికల దినోత్సవం జరుపుకుంటున్నామని సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుజాత చెప్పారు.శుక్రవారం స్థానిక డిగ్రీ కళాశాలలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుజాత మాట్లాడుతూ సమాజంలో బాలికల హక్కులు,ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడానికి జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రతియేటా జనవరి 24వ తేదీ నిర్వహిస్తున్నట్టు గుర్తు చేశారు.అయితే లింగ-ఆధారిత వివక్షను రూపుమాపడం, సమాజంలో బాలికల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడమే దీని లక్ష్యం అన్నారు.అదేసమయంలో కుమార్తెల కంటే కొడుకులకు అనుకూలంగా ఉండే లోతుగా పాతుకుపోయిన సామాజిక ఆలోచనను ఎత్తి చూపుతుందన్నారు.అందువల్ల బాల్యవివాహాలు, లింగపక్షపాతం,విద్య లేమితో సహా భారతదేశంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అసమానతలు,సవాళ్ల గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.పైగా బాలికలకు విద్యా హక్కు,సమాన అవకాశాల కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నట్టు ఆమె గుర్తు చేశారు.ఈ కార్యక్రమములో మహిళా సాధికార అధ్యక్షురాలు జి.హెన్నా,వైస్ ప్రిన్సిపాల్ జి.శామ్యూల్ అరవింద్,ఐక్యూఏసి సమన్వయ కర్త డాక్టర్ హరిప్రసాద్ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తకు పరామర్శ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలోని కోటవీధిలో నివసిస్తున్న టీడీపీ కార్యకర్త బాలాజీ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గూడూరు ఎమ్మెల్యే పాశి%శీ% సునీల్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ టిడిపి కార్యకర్త బాలాజీ మృతి పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. అనంతరం గూడూరు టిడిపి పార్టీ తరపున 25 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి , మట్టం మురళీ ,నీటి సంఘం అధ్యక్షులు యారమాపు హేమ కుమార్ రెడ్డి , అల్లూరు కరుణాకర్ రెడ్డి,పడాల రత్నయ్య, కటికాల శ్రీనివాసులు, అల్లం కృష్ణయ్య,శ్యామల,అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

జేవివి ఆధ్వర్యంలో వృద్ధులకు భోజనాలు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఓం సాయిరాం చారిటీస్ వృద్ధ ఆశ్రమం నందు జేవివిఉపాధ్యక్షులు చెంచు నారాయణ కుమారుడు నీలేష్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు భోజనాలు పంపిణీ చేయడమైనది. అనంతరం చెంచు నారాయణ మాట్లాడుతూ నా కుమారుడి పుట్టినరోజు సందర్భంగా నేను నిరాశ్రయులైన వృద్ధులకు భోజనాలు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని నా కుమారుడికి మీ అందరి ఆశీస్సులు ఉండాలని ఆశిస్తున్నానని మీకు ఏ అవసరం అయినా జే.వి.వి ద్వారా నెరవేరుస్తామని తెలిపారు. గతంలో జే.వి.వి ఆధ్వర్యంలో ఈ ఆశ్రమం నందు రూములు నిర్మిం చామని , వృద్ధులకు అవసరమైనటువంటి అన్ని వస తులు సమకూర్చామని ఇక ముందు కూడా ఏదైనా అవసరమైతే సమకూరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, పురుషోత్తమరావు, రామ మోహన్, సుబ్బారావు, ప్రభాకర్, ఆనంద్, కార్య నిర్వాహకురాలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికలను శక్తివంతం చేయండి

- డాక్టర్ మర్ధాల రవిబాబు

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండలం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ, మానవ హక్కులు మరియు సామాజిక అభివృద్ధి, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవ ప్రాముఖ్యత గురించి అవగాహన ర్యాలీ మరియు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమం గురించి ప్రధానోపాధ్యాయురాలు విష్ణువర్ధిని మాట్లాడుతూ నేడు మనం చూస్తున్నాం బాలికల పట్ల తల్లిదండ్రులు వివక్షత చూపుతున్నారని బాలికలను బాల్యంలోనే వంటింటికి పరిమితం చేసి వారి జీవితాలను చిదిమేస్తున్నారని ఇలా ఆడ మగ బేధాలు లేకుండా అందర్నీ సమానంగా చదివించాలని అన్ని రంగాల్లో వాళ్లను అభివృద్ధి చేయాలని తెలియజేశారు. అనంతరం ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్ధాల రవిబాబు మాట్లాడుతూ స్త్రీని ఎక్కడ పూజిస్తారో అక్కడ దేవతలు ఉంటారనే సామెత ప్రకారం సృష్టికి శ్రీ పురుషులు ఇద్దరూ అవసరమే అయితే నేటి సమాజంలో అడుగడుగునా బాలికల పైన అగాయిత్యాలు ఆడపిల్ల అని తెలిస్తే గర్భంలోనే భ్రూణ హత్యలు చేస్తున్నారు.ఈ విధంగా చేయడం వల్ల స్త్రీ పురుష నిష్పత్తిలో చాలా తేడా కనబడుతున్నది ఈ తేడా లేకుండా చేయాలనే సంకల్పంతో 2008వ సంవత్సరంలో జాతీయ బాలికా దినోత్సవం ప్రారంభించి ప్రతి సంవత్స రం ఒక లక్ష్యంతో అవగాహన సదస్సులు ర్యాలీలు నిర్వహిస్తున్నారని బాలికల పట్ల తల్లిదండ్రులు వివక్షత చూపకుండా బాగా చదివించాలని సృష్టికి మూలమైన స్త్రీజాతిని కాపాడాలన్నదే నా ఆకాంక్ష అని తెలిపారు. అనంతరం పాఠశాల నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు రక్షిద్దాం రక్షిద్దాం ఆడపిల్లలను రక్షిద్దాం చదివిద్దాం చదివిద్దాం బాలికలను చదివిద్దాం అనే నినాదంతో ర్యాలీ,అంబేద్కర్ సర్కిల్ దగ్గర మానవహారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సంస్థ ఈసీ మెంబర్ డాక్టర్ డి కోదండరామిరెడ్డి ఆశ వర్కర్లు 300 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు భద్రత కల్పించాలి

- ఏఐటియుసి నియోజక వర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఎంబెటి చంద్రయ్య, నారాయణ

విశాలాంధ్ర - గూడూరు : చిరు వ్యాపారస్తులకు భద్రత కల్పించాలని ఏఐటియుసి నియోజక వర్గ అధ్యక్ష , కార్యదర్శులు ఎంబెటి చంద్రయ్య,నారాయణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రోడ్డు సైడ్ నందు ఎన్నో ఏళ్లుగా చిరు వ్యాపారులు తోపుడు బండ్లు , పట్టలు కట్టుకొని వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు అన్నారు. అధికారులు ట్రాఫిక్‌కు అంతరాయం అనే నెపంతో వాళ్ళ ను ఖాళీ చేయడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. పట్టణం లో ఎన్నో అక్రమ కట్ట డాలు ఉన్నాయని వాటి జోలికి పోకుండా పేదల పై కక్ష సాధింపు చర్యలు చేపట్ట డం ఎంత వరకు సబబు అన్నారు.ఇకనైనా అధికారులు చిరువ్యాపారులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.అధికారులు వెంటనే రోడ్డు సైడ్ చిరు వ్యాపారుల తొలగింపును ఆపాలని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ , సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్ లు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపా రులకు అండగా ఉంటామన్నారు.అధికారులు వెంటనే జోరవ తీసుకొని వాళ్లకు భద్రత కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : బాలికలు అన్ని రంగాలలో రాణించాలని ప్రధానోపాధ్యాయుడు కె. రమణయ్య కోరారు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్స్ కె.యమునా , జీ జ్యోతి లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం... జనవరి 24న భారతదేశం “జాతీయ బాలికా దినోత్సవం జరుపుతోంది. మన సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల్ని నివారించేందుకు ప్రభుత్వం పాటుపడుతు న్నదన్నారు.బాలురు, బాలికల మధ్య అసమానతలను దూరంచేసేలా ప్రజల్లో అవగాహన కలిగించేందుకు జరుపుతున్నదే ఈ ప్రత్యేక దినోత్సవం. కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ... ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా బాలికలకు ఉండే హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం వంటి అంశాలపై అవగాహన కలిగిస్తూ... దేశంలో బాలికలను ముందుకు నడిపించేందుకు గట్టిగా ప్రయత్నిస్తోంది. కేంద్ర ప్రభుత్వం కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలోని ప్రభుత్వం... “బేటీ బచావో బేటీ పడావో” (బాలికలను కాపాడండి... బాలికలను చదివించండి) అనే పథకంతో... దేశవ్యాప్తంగా బాలికల రక్షణ, చదువు దిశగా ప్రయత్నిస్తోంది. కిషోరి దివాస్, హెల్త్, న్యూట్రిషన్, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్స్, బాల్య వివాహాల నిర్మూలన, బాలికల వ్యక్తిగత శుభ్రత పై అవగాహన కల్పించారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా తాళ్ల రవీంద్రబాబు

విశాలాంధ్ర - పాకాల : ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యో గుల సంఘం అధ్యక్షులుగా పాకాల గ్రంథాలయ శాఖ అధికారి తాళ్ళ రవీంద్రబాబు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. శుక్రవారం చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక ఏపిఎన్‌జిజి ఓ హోమ్ నందు జరిగిందన్నారు. నాదెండ్ల బాబ్జి ఎన్నికల అధికారిగా వ్యవహరించారని ఆయన సమక్షంలోఎన్నికలు జరిగాయని నిర్ణీత సమయంలో 7 పోస్టులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో అందరినీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఎన్నికైన కార్యవర్గాన్ని ఏ పి ఎన్ జి జి ఓ చిత్తూరు జిల్లా అధ్యక్షులు రాఘవులు, కార్యదర్శి రఘు అభినందించారు. ఈ ఎన్నికలలోజిల్లా అధ్యక్షుడిగా తాళ్ళ రవీంద్ర బాబు , జిల్లా ప్రధాన కార్యదర్శిగా మొడే తులసి నాయక్ ఉపాధ్యక్షులు గా బి.చంద్ర శేఖర్ నాయక్,సహాయ కార్యదర్శిగా ఎండి వహబ్, కోశాధికారి అమర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీ, విజయ్ ఎన్నికయ్యారు .ఈ ఎన్నిక పరిశీలుకులుగా ఎన్ జి జి ఓ చిత్తూరు జిల్లా అధ్యక్షులు రాఘవులు , కార్యదర్శి రఘు హాజరయ్యారు. ఎన్నికైన నాయకులతో ప్రమాణ స్వీకారం చేయిం చారు . ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రవీంద్ర బాబు మాట్లాడుతూ తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్న ఉద్యోగులకి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా లోని ఉద్యోగులు , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు హాజరయ్యారు.

ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి మాట్లాడుతూ బాలికల సంక్షేమం కోసం సమాన హక్కులు లింగ వివక్షత మార్పు కోసం ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలిక దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. బాల్య వివాహాలు అరికట్టడానికి, వారి హక్కులను కాపాడడానికి, రక్షణ కోసం ఆడపిల్ల పుట్టుక పట్ల తల్లిదండ్రుల ఆలోచన ధోరణి మార్పు కోసం జాతీయ బాలిక దినోత్సవ ప్రత్యేకత అని అన్నారు. అనంతరం బాలికల హక్కులు, బాల్య వివాహాలు, భ్రూణ హత్యల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారి మెహబూబీ, అంగన్వాడి సూపర్వైజర్ శివ జ్యోతి, అంగన్వాడి కార్యకర్తలు, పాఠశాల హెచ్.ఎం, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి జగ్గరాజుపల్లి యువకులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జగ్గరాజుపల్లి గ్రామం యువకులు చేరారు. తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు సూచనలతో కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణంలో భాగంగా శ్రీకాళహస్తి మండలం జగ్గరాజుపల్లి గ్రామం యువకులు యానాది నవీన్, ముద్దమూడి గ్రామం నాయకులు మేక పిల్ల లోకేష్, ఎం వెంకటేశ్వరరావు, పవన వారి కండ్రిగ గ్రామ నాయకులు చింతా సుబ్రహ్మణ్యం యాదవ్‌లు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి దేశ స్థాయి వరకు అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, రాబోవు రోజుల్లో కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని, కాంగ్రెస్ పార్టీ పునర్ వైభవానికి ప్రతి ఒక్కరూ నడుంబిగించి కష్టపడాలని, ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు చేరువ అవ్వాలని పార్టీలో చేరిన శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.

చిట్టత్తూరులో సిసి రోడ్డుకు భూమి పూజ

విశాలాంధ్ర-రామచంద్రపురం: మండలం మండలంలోని చిట్టత్తూరు కాలేపల్లి పంచాయతీ చిట్టత్తూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుంచి పాత హరిజనవాడ వరకు సిసి రోడ్డుకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి, స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేసారు.ఈ సందర్భంగా తిరుమల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో కేవలం ఏడు నెలల వ్యవధిలో కూటమి ప్రభుత్వంలో పల్లెలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నాని సహాయ సహకారాలతో రెండు లక్షల 50 వేల రూపాయలతో చిట్టత్తూరు గ్రామ ఎంపీపీ పాఠశాల నుంచి పాత హరిజనవాడ వరకు సిసి రోడ్డు వేయడానికి స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామాలలో మెరుగైన వసతులు కల్పించడానికి కూటమి ప్రభుత్వం ఎల్లవేళల కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లావణ్య, కుప్పారెడ్డి, కోటీశ్వర రెడ్డి, మురళి కృష్ణా రెడ్డి, నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏపీ బ్రాండ్ ఇమేజ్‌కు జీవం పోశారు

ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

విశాలాంధ్ర-చిత్తూరు: ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ కు కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ సమిష్టి కృషితో జీవం పోసారని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రకటనలో తెలిపారు. గడిచిన నాలుగు రోజులుగా దావోస్‌లో జరిగిన ప్రపంచ పెట్టుబడుల సదస్సులో.. ముఖ్యమంత్రి, ఐటీ మంత్రి, కేంద్ర మంత్రులు, అధికారుల బృందం ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను, అనువైన పరిస్థితులను వివరించి పెట్టుబడులను సాధించడంలో విజయం సాధించినట్లు చెప్పారు. ఐటీ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు నాడు.. వేడుకలకు దూరంగా రాష్ట్ర ప్రయోజనాలు, యువత భవిష్యత్తు కోసం దావోస్ సదస్సులో వరుస సమావేశాల్లో పాల్గొని తన నిబద్ధతను చాటుకున్నారన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన స్విస్ మెన్ సంస్థ రాష్ట్రంలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిందని, ఓర్లికాన్ అడ్వాన్స్ కోటింగ్ సొల్యూషన్ సెంటర్ ఏర్పాటు చేయనుందని, ఏఐ సెంటర్ల ఏర్పాటుకు ఆసక్తి చూపించిందన్నారు. రాష్ట్రంలో రీసెర్చ్ టెక్స్ టైల్ యూనిట్ ఏర్పాటుకు స్విస్ టెక్స్ టైల్స్ ముందుకు రావడం, ప్రపంచంలోనే అతిపెద్ద సముద్రయాన రంగ సంస్థ మార్స్క్ ఏపీలో సముద్ర తీరం పట్ల ఆసక్తి చూపించిందన్నారు. ఆరోగ్య, విద్యా రంగాల్లో ఏపీని అగ్రగామిగా మార్చేందుకు మిలిందా గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ గేట్స్ తో ముఖ్యమంత్రి చర్చలు జరపడం, రాష్ట్రంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్ డయాగ్నస్టిక్స్ నెలకొల్పేందుకు, కృత్రిమ మేధ వర్సిటీని ఏర్పాటు చేసేందుకు బిల్ గేట్స్ సమ్మతించడం జరిగిందన్నారు. మరోవైపు ప్రతిష్ఠాత్మకమైన కాగ్నిజెంట్ రాష్ట్రంలో కార్యకలాపాల ప్రారంభించేందుకు ఐటీ మంత్రి నారా లోకేష్ చేసిన కృషి ఫలించిందన్నారు. అపోలో టైర్స్, హెచ్ సిఎల్, హెకెన్, ఎజిలిటీ తదితర సంస్థలతో ఐటీ మంత్రి జరిపిన చర్చలు ఫలవంతంగా జరిగాయన్నారు. గడిచిన ఐదేళ్లలో జరిగిన ప్రతికూలతలను అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించడం ఒక్క కూటమి ప్రభుత్వానికే సాధ్యమనే విషయాన్ని దావోస్ సదస్సు నిరూపించిందని ఎమ్మెల్యే తెలిపారు.

టిడిపిలో వన్నె కులానికి ప్రత్యేక స్థానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: స్వర్గీయ నందమూరి తారక రామారావు చేతుల మీదుగా పురుడు పోసుకున్న తెలుగుదేశం పార్టీలో వన్నియకుల క్షత్రియులకు ప్రత్యేక స్థానం ఉందని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం. ఉమేష్ రావు కొనియాడారు. శుక్రవారం విజయవాడ, గొల్లపూడిలోని బిసి సంక్షేమ భవన్ లో వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేసిన శ్రీకాళహస్తికి చెందిన మిన్నల్ రవి, చిన్నా రెడ్డి, తేజోవతిలతో పాటు ఛైర్మన్ సి.ఆర్.రాజన్ లకు ఉమేష్ ఆధ్వర్యంలో బిసి విభాగం నాయకులు సన్మానం చేశారు. జగన్ రెడ్డి యొక్క అరాచక ప్రభుత్వాన్ని తరిమికొట్టడంలో కీలక పాత్ర పోషించిన బిసిల సర్వతోముఖ అభివృద్ధికి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని ఉమేష్ తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వాధినేత ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సహకారంతో వన్నియకుల క్షత్రియ వర్గాల సంక్షేమం. అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించుకొని, వన్నె కులం యొక్క సర్వతోముఖ అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన డైరెక్టర్లు, ఛైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, పద్మశాలి సాధికార సమితి తిరుపతి పార్లమెంటు నాయకుడు చింతగింజల సునీల్, వన్నియకుల క్షత్రియ సంక్షేమ సంఘం నాయకుడు మణి, శివ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

హమాలీల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పౌరసరఫరాల శాఖలో పని చేసే హమాలీల సమస్యలు పరిష్కరించాలని ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి అయ్యప్ప డిమాండు చేశారు. శ్రీకాళహస్తి పౌరసరఫరాల శాఖ గిడ్డంగి వద్ద శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలీలు నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాట్లాడుతూ... హమాలీలకు కూలి రేట్లు పెంచి జీవోను విడుదల చేయాలన్నారు. పని బిల్లు ప్రతి నెల 10వ తేదీ లోపు హమాలీల ఖాతాలో వేయాలన్నారు. పని నుంచి మానుకున్న వారికి పీఎఫ్ సొమ్ము వెంటనే ఇప్పించాలన్నారు. ఈఎస్ఐ అమలుకు అన్ని విధాల చర్యలు తీసుకోవాలన్నారు. హమాలీ కూలీ రేట్లు పెంచి జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు జనమాల గురవయ్య, పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి, మించల శివకుమార్, చారుశీల, గిడ్డంగి మేస్త్రీ గిరి, రుక్కు బాబు, రాజ్ తదితరులు పాల్గొన్నారు.

మునీర్ బాషా దాతృత్వం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ అధినేత మునీర్ బాషా తన దాతృత్వం చాటుకున్నారు. శ్రీకాళహస్తిలోని ఓ ప్రైవేటు కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న యామిని అనే విద్యార్థిని కాలేజీ ఫీజు కట్టలేక విద్యాభ్యాసం ఆపేసింది. ఈ విషయం తెలుసుకున్న మునీర్ బాషా శుక్రవారం ఆ విద్యార్థినికి రూ.12 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని యామిని మాట్లాడుతూ... తాను ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నానని, తన కుటుంబంలో ఆర్థిక పరిస్థితి వల్ల పరీక్ష ఫీజు కట్టలేక చదువు ఆపేశానన్నారు. తన సమస్య తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ సంస్థ అధినేత మునీర్ బాషా తనకు సాయం అదుకున్నారన్నారు. ఇందుకు ఆమె మునీర్ బాషాకు కృతజ్ఞతలు తెలియచేశారు.

బాలికలను కాపాడుకుందాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బాలికలను కాపాడుకుందామని ప్రగతి సంస్థ ప్రాజెక్టు కో-ఆర్డినేటరు కె.నారాయణ పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ బాలికలు ఎదుర్కొంటున్న వివక్ష, విద్య, ఆరోగ్యం, భద్రత, వారి సాధికారతను గురించి అవగాహన కల్పించడం కోసం 2008 నుంచి ప్రతి యేటా జనవరి 24న జాతీయ బాలికల దినోత్సవం నిర్వహిస్తారన్నారు. తల్లి గర్భం నుంచే బాలికలు వివక్ష ఎదుర్కొంటున్నారన్నారు. పోషకాహారం, విద్య, ఉపాధి అవకాశాలలో ఆడవారి పట్ల సమాజంలో చులకన భావం ఉందన్నారు. వీటిని నిర్మూలించాలంటే బాలికల విద్యను ప్రోత్సహించాలన్నారు. బాలికలకు విద్య ద్వారా మాత్రమే సమాజంలో న్యాయం జరుగుతుందన్నారు. బాలికలకు సమాన అవకాశాలు కల్పిస్తే ఎంతటి విజయాలైనా సాధిస్తారన్నారు. ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మొదలు దేశ ఏకైక మహిళా ప్రధాని ఇందిరా గాంధీ వరకు మహిళలలో ఆదర్శవంతులు మనకు కనిపిస్తారన్నారు. ప్రతి ఇంట్లో తల్లి, చెల్లి, భార్య రూపంలో మహిళలు పోషిస్తున్న పాత్ర ఈ సందర్భంగా మనందరం గుర్తు చేసుకోవాలన్నారు. అంబేద్కర్ గురుకులం పాఠశాల ప్రిన్సిపల్ జయశ్రీ మాట్లాడుతూ... ఆడపిల్లను చదవనిద్దాం ఎదగనిద్దాం అన్నారు. ఐసీడీఎస్ సూపర్ వైజరు రాజేశ్వరి మాట్లాడుతూ... బాల్య వివాహాలు జరుగుతున్నట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. మహిళా కానిస్టేబుల్ ద్రాక్షాయిణి బాలికలకు సంబంధించిన చట్టాల గురించి వివరించారు. సోషల్ ఉపాధ్యాయురాలు నాగ శిరోమణి బాలికలు ఉన్నత స్థానాలకు ఎదగాలని... పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని... యుక్త వయసులో ఎలాంటి ఆకర్షణకు లోను కారాదని తెలియజేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ శ్రీకాళహస్తి మండల కో-ఆర్డినేటర్ ప్రభాకర్, సిబ్బంది రామచంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి యువనేత గోపిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి వర్యులు నారా లోకేష్ జన్మదినం వేడుకలను బాలికల సంక్షేమ వసతి గృహాల్లో ఘనంగా జరుపుకున్నారు. మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు నారాయణపురం టిడిపి యువ నేత గోపిరెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్ చేసి, శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ,బీసీ, బాలికల వసతి సముదాయంలోని విద్యార్థులకు బుక్స్, పెన్నులు, ప్యాడ్లు పంచి పెట్టి, వారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నారా లోకేష్‌కి, గోపి రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న మహిళ సంక్షేమ వసతిగృహం శిథిలా వ్యవస్థకు చేరుకోవడంతో స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆకస్మిక తనిఖీలో విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి తీవ్ర ఆవేదన వ్యక్తం చేసి రెండు నెలల్లోనే అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చి 30 రోజుల్లోనే శాసనసభ్యుల ఆలోచనలకు తగ్గట్టు టిడిపి యువ నాయకుడు గోపిరెడ్డి పర్యవేక్షణలో అన్ని మరమ్మత్తులు చేపట్టి ఇటీవలే తిరుపతి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు సంక్షేమ వసతి గృహాల్లో జరుపుకోవడం పట్ల విద్యార్థినీలు ఆనంద వ్యక్తం చేసి స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

బంగారు భవిష్యత్తుకు విద్య అవసరం

విశాలాంధ్ర-పుత్తూరు: జాతీయ బాలిక దినోత్సవం 2025 సందర్భంగా పిల్లరిపట్టు పాలిటెక్నిక్ కాలేజీ నందు మరియు గోపాల కృష్ణపురం గురుకుల పాఠశాల యందు బాలికలకు బాలిక దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగినది బాలికా దినోత్సవం యొక్క థీమ్ ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికలకు సాధికారత భాగంగా బాలికలకు వారి హక్కులు బాలికల సంరక్షణ ఆరోగ్యం విద్య సామాజిక ఎదుగుదల మొదలగు అంశాలపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పుత్తూరు ఐసిడిఎస్ సూపర్వైజర్స్ బి.గీతాంజలి పి.సంధ్య, పోషణ అభియాన్ టాటా ట్రస్ట్ కోఆర్డినేటర్ సంతోష్, పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్వీ కుమార్ లెక్చరర్స్ మంజుల, జానకి మరియు గురుకుల పాఠశాల యందు ప్రిన్సిపాల్ శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్ చంద్రకళ అంగన్వాడీ టీచర్లు భానుమతి శ్రీదేవి జ్యోతి ధనమ్మ సుమలత సుమతి మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది మహిళ సంరక్షణ కార్యదర్శి తేజస్విని విద్యార్థులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ జాతర హక్కుల టెండర్ల నిర్వహణ

విశాలాంధ్ర-చిల్లకూరు: ప్రతీ సంవత్సరం లాగే తెలుగు నూతనసంవత్సర ఉగాది ముందు వచ్చే మంగళవారం ప్రారంభం అయ్యి నాలుగు రోజుల పాటు అంగరంగవైభవంగా, అత్యంత ఘనంగా నిర్వహించబోయే ముత్యాలమ్మ జాతర సందర్భంగా వివిధ రకాల లైసెన్సు హక్కులకు మరియు పనులకు టెండర్ల ను శుక్రవారం తూర్పు కనుపూరు లోని ముత్యాలమ్మ దేవస్థానం సన్నిధిలో ఛైర్మెన్ సిద్దారెడ్డి ఇంద్రసేనారెడ్డి సమక్షంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కొమ్మలపూడి నవీన్ కుమార్ నిర్వహించారు. టెంకాయలు మరియు పూజాద్రవ్యములు, దేవస్థానం చుట్టుపక్కల తాత్కాలిక అంగళ్ళు, నివేదానంతర కొబ్బరి చెక్కల సేకరణ, వేయి కళ్ళ కుండలు, అమ్మవారి ఫోటోలు, డాలర్లు మరియు దారాల విక్రయం హక్కులు వరుసగా 8.3 లక్షల, 18 లక్షల, 1.8 లక్షల, 4.82 లక్షల, 26 వేల రూపాయలకుహెచ్చుగా పాడి పాటదారులు హక్కులు దక్కించుకున్నారు. తలనీలాలు సేకరణ, పార్కింగ్ తదితర అంశాల పాటలను వాయిదా వేశారు. గత సంవత్సరం కంటే అన్ని అంశాలలో పాటలు పెరగడంతో దేవస్థానం రాబడి పెరగడం జరిగింది. ఆలయ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ బాబు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర-ఏర్పేడు: ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో పాపా నాయుడు పేట జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ప్రగతి సంస్థ మండల కోఆర్డినేటర్ సుభాష్ మాట్లాడుతూ కేవలం బాలికల విద్య ద్వారా మాత్రమే సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాలను, వారిపై జరుగుతున్న అఘాయిత్యాలను, వివక్షను అరికట్టవచ్చునన్నారు. పాపా నాయుడుపేట జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ ఆడపిల్లను చదవనిద్దాం ఎదగనిద్దాం అని అన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరుగుతున్నట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. జూనియర్ కాలేజీ లెక్చరర్ ఉమా బాలికలకు సంబంధించిన చట్టాల గురించి వివరించారు. అనంతరం జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ సిబ్బంది సుమలత రాజేశ్వరి, హెల్త్ సిబ్బంది ఉష, అంగనవాడి టీచర్స్ శారదమ్మ, శంషాద్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ వనజ హాజరయ్యారు.

ఉపాధి హామీ కార్మికులకు వేతనంతో పాటు పని దినాలు పెంచాలి

బికెఎంయు డిమాండ్

విశాలాంధ్ర-చిత్తూరు: రాష్ట్రవ్యాప్తంగా జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు రాష్ట్ర సంఘం పిలుపుమేరకు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేయంయు ఆధ్వర్యం లో చిత్తూరు జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు మాట్లాడుతూ 2005 సంవత్సరంలో జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం వచ్చినప్పటి నుండి పథకాన్ని అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వల్ల గ్రామీణ ఉపాధి కూలీలకు తీవ్ర నష్టం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యం వల్ల మన రాష్ట్రంలోని ఉపాధిహామీ కూలీలు తెలంగాణ, కేరళ, కర్ణాటక, తమిళనాడు, మన రాష్ట్రంలోని ఉత్తర కోస్తా జిల్లాల్లో వలసలు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి ఉద్దేశంతో ఏర్పాటైన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి లేదని వాపోయారు. ఇప్పటికైనా గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు 200 రోజులు పని కల్పించాలని రోజుకు 700 రూపాయలు కూలీలు ఇవ్వాలని, రాజకీయ వేధింపులు అరికట్టాలని, వలసలను నివారించాలని, ఆయా గ్రామీణ ప్రాంతాల్లోనే వారికి ఉపాధి హామీ పనులు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రకారం వారికి రాయితులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామమూర్తి, కే.రామమూర్తి, దేశమ్మ ఏఐటియుసి నాయకులు గోపీనాథ్, దాసరి చంద్ర పాల్గొన్నారు.

నిరుపయోగంగా రిసెప్షన్ కౌంటర్

ఫిర్యాదు దారులకు తప్పని తిప్పలు

విశాలాంధ్ర-రేణిగుంట: మండల కేంద్రమైన రేణిగుంట తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో గతంలో తిరుపతి పట్టణా భివృద్ధి సంస్థ నిధులతో తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ఫిర్యాదుదారుల కోసం సుమారు 10 లక్షల రూపాయల తుడా నిధులతో వేచి ఉండడానికి విశ్రాంతి భవనాన్ని నిర్మించారు. అది ఉపయోగంలోకి లేక అందులో పనికిరాని సిమెంట్ డిబ్బలను, కొయ్యలను వేయడంతో అక్కడ ఉండడానికి ఇబ్బందులు పడుతున్నారు. లక్షల నిధులు నిరుపయోగంగా మారాయి. రాబోయే రెండు నెలల్లో వేసవికాలం ఉండడంతో ఇప్పటికైనా అధికారులు స్పందించి భవనంలో ఉన్న సిమెంటు డిబ్బలను తొలగించాలని కోరుకుంటున్నారు.

మోహన్ బాబు యూనివర్శిటీని సందర్శించిన విదేశీ ప్రతినిధులు

విశాలాంధ్ర-చంద్రగిరి: మోహన్ బాబు విశ్వవిద్యాలయం (యంబియు) మలేషియా, థాయిలాండ్, ఇండోనేషియా, దక్షిణ అమెరికా దేశాల నుండి విదేశీ ప్రతినిధులకు శుక్రవారం ఆతిథ్యం ఇచ్చింది. విశ్వవిద్యాలయ నాయకత్వ బృందంతో పాటు ఛాన్స్‌లర్ పద్మశ్రీ డాక్టర్ మోహన్ బాబు, ప్రొవోస్ట్ డాక్టర్ నాగరాజ్ రాంరావ్, వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ కె.కరుణాకరన్, సిఐఎస్ఓ, వికాస్ సింగ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సరథితో ఈ ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈ సమావేశాన్ని డీన్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఈశ్వర్ సమన్వయం చేయగా, డాక్టర్ కేశవులు మరియు డాక్టర్ ఇబ్రహీం ఇన్‌చార్జ్ కోఆర్డినేటర్లుగా వ్యవహరించారు. యూనివర్సిటీ మలేషియా కెలంటాన్ (యుఎంకె), మలేషియా నుండి డాక్టర్ వీ సేంగ్ కెవ్, డాక్టర్ అర్లినా బింటి అలీ,డాక్టర్ నూరుల్ అక్మార్ బింటి చే జౌడిన్‌డాక్టర్ నూర్ హఫిజాహ్ బింటి సైదాన్‌మేజో యూనివర్సిటీ, థాయిలాండ్ నుండి డాక్టర్ యువలీ డాక్టర్ రమేష్‌ప్రభు రామరాజ్‌యూనివర్సిడాడ్ డి లాస్ ఫ్యుయెర్జాస్ ఆర్మడాస్, దక్షిణ అమెరికా నుండి డాక్టర్ జాఫర్ మొహిద్దీన్, ఇండోనేషియాలోని బాలీ యూనివర్సిటీ ప్రొఫెసర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాబోయే పరిశోధన సహకారం గురించి చర్చలు జరిగాయి, అందులో యంబియు అన్ని నాలుగు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో సహకరించి ప్రముఖ స్థాయిలో ఉన్నతమైన పరిశోధనలను ముందుకు తీసుకెళ్లనుంది. అంతే కాకుండా, యంబియు విద్యార్థుల కోసం విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలు చేపట్టాలని ప్రతినిధులు చర్చించారు. ఈ సహకారం యంబియు గ్లోబల్ రీసెర్చ్ మరియు విద్యాపరమైన మార్పిడి హబ్‌గా ఎదగడానికి మరింత ఊతం ఇస్తుంది.

జాతీయ స్థాయి పోటీలలో సత్తా చాటిన విజేత పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జాతీయ స్థాయి సైన్స్ ఒలింపియాడ్ పరీక్షలలో విజేత స్కూల్ విద్యార్థులు సత్తా చాటి విజేతలకు నిలిచిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ కె.సుబ్బరామి రెడ్డి బంగారు పతకాలను అందించి అభినందించారు. జాతీయ స్థాయిలో ముందు ముందు ఇంకా ఎన్నో విజయాలను సాధించాలని తెలిపారు. జాతీయ స్థాయి పోటీలలో విజయం సాధించిన ఐదవ తరగతికి చెందిన ఎ.సాకేత్, ఆరవ తరగతికి చెందిన ఐ. తన్మయ ప్రియ, ఓ. నిహారిక, ఏడవ తరగతికి చెందిన ఎ.బి. డిల్లీనాథ్, ఎనిమిదవ తరగతికి చెందిన డి.ముని కుమారి, ఒ.ముని యువరాజ్, తొమ్మిదవ తరగతికి చెందిన కె.నూతన, విద్యార్థులందరిని ప్రిన్సిపాల్ రాం ఉమా సింగ్ అభినందించి వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-గూడూరు: స్థానిక ఎస్.కే.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రయాణికుల భద్రతపై తీసుకోవాల్సిన చర్యలపై ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ డిపార్ట్మెంట్ తరపున టీ. ప్రసన్నకుమార్ విద్యార్థులను ఉద్దేశించి సురక్షితమైన ప్రయాణ మార్గాలను అనుసరించాలని, విద్యార్థులు తొందరపడి ఆలోచన రహితంగా వివిధ వాహనాలను వాడకూడదని ముఖ్యంగా వాహనానికి కావలసిన అన్ని రకాల ధ్రువపత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని, 14 సంవత్సరాలు నిండిన వాహనాలను మరలా మరలా రిపేరు చేసుకుని వాడకూడదని, ప్రమాదాలు జరగకుండా హెల్మెట్స్ విధిగా ధరించాలని తెలియజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శివప్రసాద్ మాట్లాడుతూ వివిధ వాహనాలను నడిపేటప్పుడు, ప్రయాణాలు చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ఇతరులకు ఇబ్బంది కలగకుండా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఝాన్సీ వాణి, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.విజయ మహేష్, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్. బి.వీరకుమార్, లక్ష్మీ హిమబిందు తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వన్నియకులక్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ చైర్మన్‌గా సి.ఆర్.రాజన్ ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-తిరుపతి: శుక్రవారం విజయవాడలో వన్నియకుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ చైర్మన్ సి.ఆర్.రాజన్, వన్నియకుల క్షత్రియ ఆత్మీయ బంధువులు మరియు జనసేన నాయకుల సమక్షములో వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్‌గా జనసేన పార్టీ ముత్యాలరెడ్డి పల్లి అధ్యక్షులు బాలసుబ్రమణ్యం అయ్యంగారు ప్రమాణస్వీకారం చేసారు. ఈ అవకాశము కల్పించిన జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ కి, తిరుపతి ఎంఎల్ఏ అరణి శ్రీనివాసులుకి మరియు ఉమ్మడి చిత్తూరు జిల్ల అధ్యక్షులు, రాష్ట్ర పిఏసి సభ్యులు డా. పసుపులేటి హరిప్రసాద్‌కి హృదయపూర్వక ధన్యవాదము తెలుపుతూ వన్నియకుల క్షత్రియుల అభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలిపారు.

బాలికలపై దురాగతాలను అరికట్టాలి

విశాలాంధ్ర-పుత్తూరు: మనదేశంలో స్త్రీని ఆదిశక్తిగా, చదువుల తల్లిగా, ధన దేవతగా పూజిస్తున్నప్పటికీ బాలికల పట్ల ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని ప్రధానోపాధ్యాయులు విమల అన్నారు. వడమాల పేట మండలంలో ప్రభుత్వ పాఠశాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా రమణి ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం శుక్రవారం ఉదయం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ కన్వీనర్ మాట్లాడుతూ భారత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల వికాసానికి ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గర్భస్థ శిశువుల హత్య చేయడం, ఆడ శిశువులపై అత్యాచారాలు, బాల్య వివాహాలు మొదలైన దురాగతాలను నివారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కృష్ణవేణి, హిమ, శైలు, జయంతి, గంగులమ్మ, మహాలక్ష్మి, వరలక్ష్మి, నాగమణి, దిల్లమ్మ, సుమతి, రేవతి, రేఖ, మంజుల, అంగన్వాడి కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం

విశాలాంధ్ర-కార్వేటి నగరం: కార్వేటినగరం బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్త్రీశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్వేటి నగరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మ సునంద ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి హెచ్ఎం గాయత్రి దేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం గాయత్రి దేవి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో ముందుఉండాలని పేర్కొన్నారు. సిడిపిఓ పద్మ సునంద మాట్లాడుతూ బాలికలు వివక్షతకు గురికాకుండా చక్కగా చదువుకోవాలని తద్వారా మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని తెలపడం జరిగింది. తమ హక్కులను వినియోగించుకోవడంలో తోటి బాలికల సహకారం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మహిళా పోలీస్ అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు విద్యార్థినులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ కుంభాభిషేకం

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అమర్, మాజీ ఎమ్మెల్సీ రెడ్డెప్ప రెడ్డి

విశాలాంధ్ర-పెద్దపంజాణి: పెద్దపంజాణి మండలంలోని గోనమాకుల పల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ విద్యా వరసిద్ధి వినాయక స్వామి దేవస్థాన విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రెడ్డెప్ప రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారికి ఘన స్వాగతం తెలియజేసి సన్మానించారు. కుంబాభిషేకాన్ని పురస్కరించుకొని ఆలయంలో వేద పారాయణం, గణపతి పూజ, పుణ్యాహవచనం, కలశ ఆరాధన, మహా మంగళ హారతితో అనంతరం శ్రీ మహాగణపతి దివ్య ప్రాణ ప్రతిష్ఠాపన జరిగింది. అనంతరం తీర్థ ప్రసాద వినియోగంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పెద్దపంజాణి మాజీ, ప్రస్తుత ఎంపీపీలు విజయభాస్కర్ రెడ్డి, రెడ్డెప్ప, రెడ్డి సంఘం నాయకులు అమరనాథ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డిలతో పాటు టీడీపీ మండల అధ్యక్షులు ఆనంద్, ప్రధాన కార్యదర్శి చలపతి మరియు ఆలయ ధర్మకర్త నాగభూషణ రెడ్డి తదితరులు ఉన్నారు.

బాలికలపై దురాగతాలను అరికట్టాలి

విశాలాంధ్ర-పుత్తూరు: మనదేశంలో స్త్రీని ఆదిశక్తిగా, చదువుల తల్లిగా, ధన దేవతగా పూజిస్తున్నప్పటికీ బాలికల పట్ల ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని డాక్టర్ కందేరి శ్రీదేవి అన్నారు. 2008వ సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం జనవరి 24వ తేదీని జాతీయ బాలిక దినోత్సవం గా జరుపుకుంటారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరులో శుక్రవారం స్త్రీ సాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ కన్వీనర్ డాక్టర్ కందేరి శ్రీదేవి మాట్లాడుతూ భారత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల వికాసానికి ఎన్నో పథకాలను. ప్రవేశపెడుతున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గర్భస్థ శిశువుల హత్య చేయడం, ఆడ శిశువులపై అత్యాచారాలు, బాల్య వివాహాలు మొదలైన దురాగతాలను నివారించాలని డాక్టర్ కే.శ్రీదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ.దేవకి, డాక్టర్ వి.వాసవి, డాక్టర్ కె.శ్రీనివాస్, లక్ష్మీబాయి తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుమల శ్రీవారిని శుక్రవారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తన సతీమణి బొజ్జల రిషితారెడ్డితో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డితో పాటు టీడీపీ నేతలు నాగమల్లి దుర్గాప్రసాద్, అశ్వద్ధామ, వినయ్, కలవగుంట సుధాకర్ రెడ్డి, బాలాజీ రెడ్డి, ప్రవీణ్, సాయి, లక్కీ, చందు తదితరులు శ్రీవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

నేడు ఆర్‌సి పురంలో జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-రామచంద్రాపురం: జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా మండల రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ నిర్వహించనున్నట్లు తహశీల్దార్ కే.వెంకటరమణ శుక్రవారం ఒక పర్యటనలో తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీలో పాల్గొనేందుకు అన్ని శాఖల అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది హాజరుకావాలని కోరారు. ఈ ర్యాలీ తహశీల్దార్ కార్యాలయం నుండి ఆర్‌సి పురం కూడలి వరకు నిర్వహిస్తామన్నారు. కూడలిలోని మానవహారంగా నిలబడి ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బిఎల్‌వోలు హాజరు కావాలని తాసిల్దార్ కోరారు.

మామిడిలో పూత మరియు పిందె దశలో చేపట్టవలసిన సస్య రక్షణపై రైతులకు శిక్షణ

విశాలాంధ్ర-చంద్రగిరి: మామిడి పూత పిందె దశలో చేపట్టవలసిన సస్య రక్షణ పద్ధతులపై రంగంపేటలో రైతులకు శుక్రవారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి బి.దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ మామిడిలో డిసెంబర్, జనవరి మాసాలలో కురిసిన వర్షాలు, రాత్రి, పగటి ఉష్ణోగ్రతల మధ్య వ్యత్యాసం పూత రావడానికి అనుకూలంగా లేకపోవడం, సరైన యాజమాన్య పాటించక పోవడం, ఎరువులు సరైన మోతాదుల్లో చెట్లకు అందించక పోవడం అని తెలిపారు. రైతులు 13:0:45 (మల్టీ-కె) – 10 గ్రా., ఫార్ములా 4 సూక్ష్మ దాతు మూలకాలమిశ్రమం 2 గ్రా., క్లోరోపైరిఫాస్ 50 శాతం ఇసి- 2 ఎంఎల్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయడం వలన నిద్రావస్థలో ఉన్న మొగ్గ, పూ మొగ్గగా మారే అవకాశం ఎక్కువ శాతం ఉంటుందని తెలిపారు. పూత వచ్చిన తోటలలో పూతను తేనె మంచు పురుగు, అంత్రక్నోస్ తెగుల్లు ఆశించకుండా నివారణకు పచ్చిపూత దశలో బుప్రోఫెజిన్ 20 శాతం ఎసిఫేట్ 50 శాతం కాంబినేషన్ లో లభ్యమయ్యే పురుగు మందు 1 గ్రా. మరియు మాంకోజెబ్ 63 శాతం కార్బెండజిమ్ 12 శాతం కాంబినేషన్ లో లభ్యమయ్యే తెగులు మందు 1.5 గ్రా., ఫార్ములా 4 – 2 గ్రా., గమ్ 0.5 మి.లీ., ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచనలు ఇచ్చారు. రైతులు సంఘాలుగా ఏర్పడటం వలన మధ్య దళారుల ప్రమేయం లేకుండా సంఘం ద్వారా మార్కెట్ లో అన్ని రకాల ఉద్యాన పంటలను మంచి ధరలకు అమ్ముకోవచ్చుని, మినిమల్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా ఆమ్చూర్, మామిడి తాండ్ర, మామిడి ఒరుగులు, ఊరగాయలు వంటి వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేసి మార్కెటింగ్ చేసుకోవచ్చని, కలెక్షన్ సెంటర్లను నిర్మించి మామిడి కాయలను వాషింగ్, గ్రేడింగ్ మరియు ప్యాకింగ్ చేసి అధిక ధరకు అమ్ముకోవచ్చని రైతులకు రైతు సంఘాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఉద్యాన అధికారి ఎస్.శైలజ, రంగంపేట సర్పంచ్, డ్రిప్ మైక్రో ఇరిగేషన్ ఏరియా ఆఫీసర్, గ్రామ ఉద్యాన సహాయకురాలు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

అధికారులు పంచాయతీ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర-రామచంద్రాపురం: గ్రామ పంచాయతీల్లో త్రాగు నీరు, వీధి దీపాలు, పారిశుధ్య పనుల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీపీ బ్రహ్మానందం రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు వారి ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కమ్మపల్లి, కుప్పంబాదూరు పీహెచ్సీ వైద్యులకు సూచించారు. అంగన్వాడి సూపర్వైజర్లు బాలింతలు, కిషోరబాలికలకు, అంగన్వాడి విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని క్రమం తప్పకుండా అందించాలన్నారు. పీఎం సూర్య ఘర్ లో భాగంగా ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ ఏర్పాటు చేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ గిరి తెలిపారు. జడ్పీటీసీ ఢిల్లీ రాణి మాట్లాడుతూ లైన్మెన్లు గ్రామాలలో స్నేహపూరితంగా ఉండి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. గ్రామాలలో పారిశుధ్యం పై అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీపీ ఆదేశాల మేరకు అనుప్పల్లి వైపు నూతనంగా బస్సును ప్రారంభించినట్లు ఆర్టీసి ప్రతినిధి శంకర్ నాయుడు తెలియజేశారు. రాయల చెరువు ముంపు ప్రాంత రైతులకు రెవిన్యూ నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో వారి సమస్యను పరిష్కరించాలన్నారు. అలాగే మొరవ కాలువ రైతులకు నష్ట పరిహారం అందించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో ఐసిడియస్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర-రామచంద్రాపురం: మండలంలోని కుప్పంబాదూరు, నెత్తకుప్పం, అనుప్పల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఐసిడియస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ ప్రధీప మాట్లాడుతూ బాలికల విద్య వారిపై జరిపే దూషణలు పిల్లల రక్షణ కోసం పనిచేస్తున్నటువంటి వ్యవస్థ గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఐసిడియస్ సూపర్ వైజర్ పావనశ్రీ మాట్లాడుతూ బాలికల పోషకాహారం తోపాటు మంచి విద్యను అందుకున్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజానికి దోహదం చేస్తుందని చెప్పారు. ఐసిడియస్ సూపర్ వైజర్ రేవతి మాట్లాడుతూ ప్రతి బాలికకు సంపూర్ణ ఆరోగ్యం ఆహారంలో నాణ్యత ఋతు స్రావం పరిశుభ్రత పాటించాలన్నారు. కుప్పం బాదూరు సుజనకుమారి మాట్లాడుతూ నాణ్యమైన విద్య నైపుణ్యం ఉపాధి గురించి, అక్రమ రవాణా, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు.

విద్య తోపాటూ క్రీడలకు ప్రోత్సాహం

ఎల్‌పిపిఎస్ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-చిల్లకూరు: చిల్లకూరు లిటిల్ ఏంజిల్స్ పబ్లిక్ స్కూల్ 40వ క్రీడా దినోత్సవం శుక్రవారం పాఠశాల క్రీడా మైదానంలో ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ వాలీబాల్ మాజీ క్రీడాకారులు కే.అజయ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ జెండాను, క్రీడా పోటీల జండాలను ఎగురవేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. కరెస్పాండెంట్ బుసారెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో విద్య తో పాటూ క్రీడలకు సమాన అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు అందరూ బాగా చక్కగా చదువుకోవడం ద్వారా అభివృద్ధి లోకి రావాలని ఆకాంక్షించారు. ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన విధ్యార్ధులకు బహూమతులను ముఖ్య అతిధి మరియు శ్రీకాంత్ రెడ్డిలు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ ఓం నమశ్శివాయం, ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్ రెడ్డి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఆధునిక వ్యవసాయ పద్దతులపై అవగాహన

విశాలాంధ్ర-చిల్లకూరు: గుమ్మళ్ళ దిబ్బ రైతులకు శుక్రవారం ఆదానీ క్రిష్ణపట్నం పోర్టు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులకు పోర్టు సిఇవో జగదీష్ పటేల్ సహకారంతో వివిధ పరికరాలను అందచేశారు.

ప్రభుత్వ పాఠశాలలో సామాజిక తనిఖీ

విశాలాంధ్ర-పెద్దపంజాణి: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సోషల్ ఆడిట్ డిఆర్పి బి.రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాలలో శుభ్రత, మౌలిక వసతులు కల్పన, మధ్యాహ్నం భోజన పథకం నిర్వహణ, పాఠశాలకు విద్యార్థులు హాజరు శాతాన్ని రిజిస్టర్లు పరిశీలించారు. అనంతరం పాఠశాల కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులతో గ్రామసభ నిర్వహించి తల్లిదండ్రుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి స్థానిక విద్యార్థుల తల్లిదండ్రుల ప్రజా ప్రతినిధుల సహకారం అవసరమని పాఠశాల విద్యాభివృద్ధికి కలిసి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవ పిల్లే, పాఠశాల చైర్మన్ అమరావతి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'తిరుపతి బౌద్ధ క్షేత్రం' ఆవిష్కరణ

విశాలాంధ్ర-తిరుపతి: ప్రముఖ చరిత్రకారులు, పురాతత్వ పరిశోధకులు జమునాదాస్ రాసిన 'తిరుపతి బౌద్ధ క్షేత్రం', తెలుగులో 'భారత రాజ్యాంగం' తదితర 16 పుస్తకాలను తిరుపతి అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం రాత్రి ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ సభకు అధ్యక్షత వహించిన శ్వేత మాజీ డైరెక్టర్ భూమన్ మాట్లాడుతూ, 'తిరుపతి బౌద్ధ క్షేత్రం' పుస్తకంలో చరిత్రలో ఏం జరిగిందో రచయిత జమునాదాస్ సవినయంగా రాశారే కానీ, తిరుమలను బౌద్ధులకు అప్పగించ మని రాయలేదని చెప్పారు. 1991లో జమునా దాస్ రాసిన ఈ పుస్తకం అనేక భారతీయ భాషల్లోకి అనువాదమైందని, చివరగా తన మిత్రుడు ఏ.ఎన్.నాగేశ్వరరావు చక్కని తెలుగులోకి అనువాదం చేశారని అన్నారు. ఆధార్ మాజీ డైరెక్టర్ జనరల్ పీ.ఎస్.ఎన్. మూర్తి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం సామాజిక విప్లవాన్ని సృష్టించిందని, రాజ్యాంగం సృష్టించిన విప్లవంలో భాగంగానే మనం ఇక్కడ కూర్చుని మాట్లాడగలుగుతున్నామని అన్నారు. ఈ పుస్తకాలను అచ్చు వేసిన సమాంతర పబ్లికేషన్ అధ్యక్షులు వరుణ్ కుమార్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు అమలు జరిగినట్టయితే అభివద్ధిలో భారతదేశం చైనాను మించిపోయేదని పేర్కొన్నారు. తిరుపతి బౌద్ధ క్షేత్రం అనువాద రచయిత ఏ.ఎన్. నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఈ పస్తకాన్ని మూడేళ్ళ క్రితమే రాశానని, సమాంతర పత్రికలో సీరియల్ గా వచ్చిందని గుర్తు చేశారు. సభలో రజ్యాంగ పరిరక్షణ కమిటీ బాధ్యులు పి.అంజయ్య, సీపీఐ నాయకులు చిన్నం కాళయ్య, న్యాయవాది జి.కోదండరాం, పౌర చైతన్యవేదిక కార్యదర్శి ఏ.ఎన్. పరమేశ్వరరావు, ఏఐవైఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.సంతోష్ కుమార్, అంబేద్కర్ భవన్ అధ్యక్షులు డాక్టర్ పి.పరమశివన్, కార్యదర్శి కె.నాగేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

అర్హులకు మూడు సెంట్లు స్థలం ఇవ్వాలి

సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య డిమాండ్

విశాలాంధ్ర-పుత్తూరు: రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా విజయపురం మండలంలోని పేదలకు అందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని కేవీపురం దళితవాడలో జగనన్న పట్టాలకు ఇచ్చిన వారికి ఇంటి స్థలాలు చూపించాలని కోరుతూ సిపిఐ పార్టీ మండల నాయకులు రవి ఏసు పాదం అధ్యక్షతన విజయపురం ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య పాల్గొని మాట్లాడుతూ ఈరోజు విజయపురం మండలంలో ఉన్న పేదల ప్రజలకి ఎస్సీ ఎస్టీ బీసీలకు అర్హులైన పేదలకు అందరికీ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన విధంగా మూడు సెంట్లు ఇంటి స్థలాల కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో కేవీపురం దళితవాడలో సుమారు 65 నుంచి 70 వరకు సర్వేనెంబర్ 183 జగనన్న పేరుతో ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగింది. కానీ రెవెన్యూ అధికారులు ఇంటి స్థలాలను గుర్తించి వారికి లబ్ధిదారులకు కేటాయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. విజయపురం మండలంలో ఉన్న రెవెన్యూ అధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే వారికి కేటాయించిన ఇంటి పట్టాలకు హద్దులు ఏర్పాటు చేసి ఇల్లులు నిర్మించాలని డిమాండ్ చేశారు. కె.వి. పురంలో జగనన్న పేరుతో ఇచ్చిన పట్టాలకు ఇంతవరకు స్థలం చూపించలేదు. కావున ఇప్పుడు స్థలము చూపించే విధంగా చర్యలు తీసుకుని ప్రస్తుతం ఇచ్చిన ఒక సెంటు బదులు మూడు సెంట్లు ఇంటి స్థలం కేటాయించాలని, అధికారుల ఆ విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విజయపురం మండలానికి వచ్చిన నగిరి ఆర్డీవో దృష్టికి కె.వి.పురం ఇంటి స్థలాల విషయాన్ని తీసుకెళ్లడం జరిగింది. వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేసే విధంగా తొందరగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ యంత్రాంగాన్ని ఆదేశించడం జరిగింది. ధర్నా అనంతరం ఎమ్మార్వో వినతి పత్రంతోపాటు అర్హులైన వారికి ఇంటి స్థలాల కోసం మరియు కె.వి.పురం గ్రామానికి ఇచ్చిన జగనన్న పట్టాలకు స్థలం చూపించాలని కోరుతూ వ్యక్తిగత అర్జీలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు రవి ఏసు పాదం నాయకులు జయలలితా శారద నందిని సోకమ్మ చిన్నమ్మ మునివేలు రాజేష్ హరీష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జనసంచారం లోకి కొండముచ్చు కోతి

వింతగా చూసిన తడ ప్రజలు

విశాలాంధ్ర-తడ: మండల కేంద్రమైన తడకండ్రిగ బజారులో శుక్రవారం సాయంత్రం కొండముచ్చు కోతి దర్శనమిచ్చింది. దీంతో స్థానిక ప్రజలు ఆ కోతిని తిలకించేందుకు భారీగా తరలివచ్చారు. బజారు కూడలి నందు వేరుశనగపప్పు అమ్మే కొట్టు పైకి ఎక్కి వేరుశెనగ కాయలను తింటుండగా స్థానిక ప్రజలు వింతగా చూస్తూ తమ ఫోన్ కెమరాలకు పని కల్పించారు. సమీప అడవులనుండి తడ కు చేరుకున్నట్లు తెలుస్తోంది. ఈ కొండ ముచ్చు కోతిని చూసేందుకు వింతగా వుంది అని స్థానిక ప్రజలు చర్చించు కుంటున్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: స్త్రీ శిశు సంక్షేమ శాఖ రాస్ చైల్డ్ ఫండ్ సంయుక్త ఆధ్వర్యంలో రేణిగుంట మండలంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో డిసిపిఓ శివశంకర్ మాట్లాడుతూ బాలికల విద్యా బాలికలపై జరిపే దూషణలు, పిల్లల రక్షణ కోసం పనిచేస్తున్నటువంటి వ్యవస్థల గురించి వివరించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ అనంతలక్ష్మి బాలికలు పోషకాహారంతోపాటు మంచి విద్యను అందుకున్నప్పుడే ఆరోగ్య వంతమైన సమాజానికి దోహద పడగలరని వివరించారు. రాస్ బాలాజీ బాలవికాస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఆడపిల్లలకు ఉన్నటువంటి హక్కుల గురించి, చదువుకోవడానికి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు విష్ణువర్ధిని మాట్లాడుతూ అమ్మాయిలు క్రమశిక్షణతో ఉన్నప్పుడే చదువుతోపాటు మంచి నడవడిక అలవాటు అవుతుందని కుటుంబానికి, సమాజానికి, దేశానికి మంచి పేరు తీసుకు రాగలరని తెలియజేశారు. కౌన్సిలర్ కల్పన మాట్లాడుతూ ఆడపిల్లలపై జరిగే దూషణల గురించి వివరిస్తూ ప్రతిక్షణం అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా సమస్య ఎదుర్కొన్నప్పుడు తప్పకుండా పెద్దలకు తెలియపరచాలని అన్నారు. జన విజ్ఞాన వేదిక వెంకటరమణ మాట్లాడుతూ ఆడపిల్లలపై జరిగే అరాచకాలను ధైర్యం ఎదుర్కోవాలని అటువంటి సందర్భాల్లో విషయాలను దాచి పెట్టకుండా పెద్దలకు, పేరెంట్స్‌కు, టీచర్లకు తెలియపరచాలని అమ్మాయిలకు సూచించారు. ఆకాంక్ష సంస్థ అధిపతులు రవికుమార్ మాట్లాడు తూ ఆడపిల్లల విద్యకు మంచి అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకొని వాళ్ల కాళ్లపై నిలబడి సమాజానికి దేశానికి ఉపయోగపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మిషన్ వాత్సల్య సిబ్బంది మహిళా పోలీసులు పూర్ణిమ, నాగమణి, కోఆర్డినేటర్లు శైలజ, భారతి, నాగేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

అబ్బాగ్యులకు అండగా సహృదయ సేవా సమితి

విశాలాంధ్ర-కార్వేటి నగరం: అభాగ్యులకు సహృదయ సేవాసమితి స్వచ్ఛంద సంస్థ ఎప్పుడు అండగా ఉంటుందని ఆ సంస్థ అధ్యక్షుడు టి.తిరుమలయ్య అన్నారు. కార్వేటి నగరం ముస్లిం కాలనీకి చెందిన డంకా అఫ్జల్ కొన్ని నెలలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నట్లు సమాచారం అందుకున్న సహృదయ సేవా సమితి సభ్యులు శుక్ర వారం తక్షణ సహాయం కింద హాస్పిటల్ ఖర్చులకు ట్రస్టు ద్వారా మొత్తం 26000 నగదు రూపంలో బాధ్యతుడికి అందించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు తిరుమలయ్య జయచంద్ర మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అపర్ణ హస్తముగా సహృదయ సేవాసమితి స్వచ్ఛంద సంస్థ నిలుస్తుందని గుర్తు చేశారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న అఫ్జల్ ఆదుకోవడానికి దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి దాతృత్వాన్ని చాటుకోవాలని కోరారు. అనంతరం సహృదయ సేవా సమితి సమస్త సభ్యులు న్యామతుల్లా సర్దార్, తేవా, పన్నీరు సెల్వం, తల్లూరు పాల్గొన్నారు.

పారిచెర్లవారిపాళెం బాలికాదినోత్సవం

విశాలాంధ్ర-చిల్లకూరు: పారిచెర్లవారిపాళెం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలికా దినోత్సవం ప్రజేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. భారత దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇంధిరాగాంధీ ప్రమాణస్వీకారం చేసింది జనవరి 24 అని తెలిపారు. బాలికలు ఉన్నత విద్యా వంతులు అయితే మెరుగైన సమాజం తయారు అవుతోంది అని తద్వారా దేశ అభివృద్ధి జరుగుతుంది అన్నారు. మహిళా ఉపాధ్యాయులు, బాలికల ర్యాలీ జరిగింది. పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్, మంజుశ్రీ, చంద్రశేఖర్, మాధవయ్య, ఆదిలక్ష్మి, నాగభూషణ, విద్యుల్లత, కామేశ్వరి, సురేంద్ర, మస్తానయ్య, రమణయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కొల్లు రవీంద్రకు ముక్కంటి ప్రసాదాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీం ద్రకు శుక్రవారం ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మంత్రి కొల్లు రవీం ద్రను గుడ్లూరు మయూర్ విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిశారు. ముక్కంటి శేష వస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఇందుకు మంత్రి కొల్లు రవీంద్ర సానుకూలంగా స్పందించారు.

పవార్ ఇంట్లో ఆతిథ్యం స్వీకరించిన ఎమ్మెల్యే కన్నా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మాజీ మంత్రి, ప్రస్తుత శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులతో కలసి శు క్రవారం శ్రీకాళహస్తీశ్వరస్వామి ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు, దివంగత నేత శాంతారాం పవార్ ఇంట్లో ఆతిథ్యం స్వీకరించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శన అనం తరం ఆయన శాంతారాం జె. పవార్ ఇంటికి వచ్చారు. అల్పాహారం తీసుకుని కాసేపు కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. శాంతారాం జె. పవార్ తో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. రాజకీయాలకు అతీతంగా పవార్ తనకు చిరకాల మిత్రుడన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తున్న కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పీవీఆర్ గ్రూప్ డైరెక్టర్స్ జనార్ధన్ రావు జె.పవార్, పరమేశ్వర రావు వి.పవార్, జి.వి. రమణమూర్తి (స్వామి), పదోల్కర్ మహేశ్వర రావు, టీటీడీ రమణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో కన్నా లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం మాజీ మంత్రి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి ఈయనకు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేత మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మెడలోతు నీటిలో...

కడసారి కష్టాలు

విశాలాంధ్ర -ఏర్పేడు : ఏర్పేడు మండలం యం డి పుత్తూరు గ్రామంలో ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు నిర్వహించాలంటే చెప్పనలవి కాని కష్టాలని గ్రామస్తులు వాపోతున్నారు. యం డి పుత్తూరు గ్రామానికి ఈ నాటికీ స్మశానం నకంటూ ఎటువంటి స్థలమూ లేదు. అనాదిగా గ్రామం పక్కనే ప్రవహిస్తున్న స్వర్ణముఖీ నది ఒడ్డున దహనసంస్కారాలు నిర్వహించేవారు. ఇటీవల వర్షాల కు నదిలో నీటి ప్రవాహం అధికమై నదిదాటుటకు అనుకూలంగా లేకున్నది. గ్రామంలో గురువారం చింత పుట్టాలమ్మ(98 సంవ త్సరాలు) మరణించారు .శుక్రవారం ఉదయం దహనక్రియలు నిర్వహించుటకు స్వర్ణముఖి నదీ వద్దకు వెళ్లగా అవతల ఒడ్డుకు మెడలోతు నీటి ప్రవా హంలో వెళ్లలేక నానా ఇబ్బందులు పడి ఎలాగోలాగా కార్యక్ర మం నిర్వహించారు.ఈ కార్యక్రమం నకు కనీసం దాయాదులు కూడ అవతలి ఒడ్డుకు వెళ్లలేక ఇవతలే చేరుకుని చివరిచూపు చూసుకొని గుప్పెడు మట్టి వేయుటకు నోచుకోలేని దుస్థితి ఏర్పడిందని బాధపడుతూ మాగ్రామానికెప్పుడు ఈ స్మశాన కష్టాలు తీరుతా యని ఆవేదన వ్యక్తంచేసారు.మా గ్రామంలో వర్షాకాలంలో నీటి ప్రవాహం ఉన్నపుడు ఎవరైనా చనిపోతే నదీ ప్రవాహంలో వదిలే పరిస్థితి వస్తుందని ఆ కాలంలో మరణాలు సంభవించకూడదని దేవుళ్లని ప్రార్థిస్తామని గ్రామస్తులు తమ బాధను తెలిపారు.కావున అధికారులు పెద్దలు మా గ్రామ స్మశాన సమస్యను పరిష్కరించి చివరిమజిలీ కష్టాలనుండి విముక్తి కలిగించాలని గ్రామస్తులు తమ ఆవేదనను తెలియపరిచారు.

వేగంగా జాతీయ రహదారుల నిర్మాణం

భూసేకరణ నిబంధనల ప్రకారం రైతులకు నష్ట పరిహారం - సకాలంలో భూసేకరణ ప్రక్రియ పనులను పూర్తి చేయాలి: కలెక్టరేట్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: నాయుడుపేట, తూర్పు కనుమూరు 6లైన్ జాతీయ రహదారుల నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం కోట మండలం నందు ఏపిసిఓ క్యాంప్ కార్యాలయంలో నాయుడుపేట తూర్పు కనుపూరు 6 లైన్ జాతీయ రహదారుల నిర్మాణం, గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ వే, ఫోర్ట్ కనెక్టీవీటి ప్రాజెక్ట్స్ పై గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, నెల్లూరు నేషనల్ హైవే పి డి చౌదరి, నేషనల్ హైవే, ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టరేట్ సమీక్ష సమావేశం నిర్వహించారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాయుడు పేట, తూర్పు కనుమూరు 6 లైన్ జాతీయ రహదారుల నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి అని అన్నారు. నాయుడుపేట తూర్పు కనుపూరు 6 లైన్ జాతీయ రహదారుల నిర్మాణం, గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ వే, ఫోర్ట్ కనెక్టీవీటి ప్రాజెక్ట్స్ పనులు త్వరితగతిన పూర్తి చేయా లని తెలిపారు. రహదారుల నిర్మాణానికి సంబంధించి అవసరమైన భూసేకరణకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని తెలిపారు. రహదారుల నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి కావడానికి ఇరిగేషన్ , రివెన్యు, పోలీస్ శాఖ అధికా రులు సహకరించాలని అన్నా రు. ఈ సమావేశంలో సైట్ ఇంజనీర్ వేణుగోపాల్, కోట, చిల్లకూరు, ఓజిలి, నాయుడుపేట జెజె రావు, శ్రీనివాసులు, పద్మావతి, రాజేంద్ర, ఇరిగేషన్ఈఈశ్రీనివాసరావు,కోట ఎస్ఐ పవన్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వి. హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర -తిరుపతి: గతంలో ఇక్కడ చేసిన అనుబ వంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ మరింత మెరుగైన సేవలను అందిస్తా. ఆత్మ విశ్వాసం, ప్రణాళికాబద్ధమైన విధానంతో జిల్లాలో శాంతి భద్రతలు కాపా డటానికి, పోలీస్ శాఖ ప్రతిష్ఠను పెంచటానికి నూతన దిశగా ముందడుగు వేస్తాను. జిల్లా ఎస్పీ.వి.హర్షవర్ధన్ రాజు తిరుపతి జిల్లా అనేది ఆధ్యాత్మి కంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ప్రాంతం కావడంతో ఇక్కడ ప్రజల సహకారం ముఖ్యం, శాంతిభద్రతలను పరిరక్షించేం దుకు బాధ్యతా యు తంగా వ్యవహరి స్తానని అలాగే పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరూ సహకరిం చాలని,కొత్త శక్తితో, నిబద్ధతతో పోలీస్ సిబ్బంది విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా ఉంటారని ఆశిస్తున్నాను ,తిరుపతి జిల్లాకు మళ్లీ సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు నిజంగా నేను అదృ ష్టంగా భావిస్తున్నాను.నా సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించి, శక్తి వం చన లేకుండా చెసే విధంగా నా ప్రయత్నం నేను చేస్తాను, తిరు పతి అనేది ఆధ్యాత్మిక కేంద్రం, ఇక్కడకు రోజుకు చాలా భక్తులు వచ్చి వెళుతుంటారు, వారికి సేవ చేయడం పోలీసుల కర్తవ్యంగా నేను భావిస్తున్నాను.పోలీస్ సిబ్బంది అందరూ మంచిగా సేవ చేసినట్లయితే ఆ దేవా దేవుడికి సేవ చేసినట్లే అదే విధంగా రానున్న ముందు రోజుల్లో పోలీసు సిబ్బంది అందరూ విధులను క్రమశిక్షణతో నిర్వహిస్తారని భావిస్తు న్నాను.మార్పు అనేది నేను ముందుగానే చెప్పలేను పనులు చేసి చూపి స్తాను. మనం చేస్తున్న విధులను సక్రమంగా చేసే విధంగా ప్రతి సిబ్బంది ప్రయత్నించాలి ప్రజలకు మెరుగైన సేవలను అందించాలి, అప్పుడే మార్పు అనేది ప్రజల నిర్ణయిస్తారు. కాబట్టి కష్టపడి పని చేయాలి. ముఖ్యంగా శాంతి భద్రతల విషయంలో గాంజా, ఓపెన్ బూసింగ్, విజిబుల్ పోలీ సింగ్, వీటిపై అధిక ప్రాముఖ్యత తీసుకుంటానని జిల్లా, ఎస్పీ అన్నారు.

తిరుమలలో భవనాల పేర్లు మార్పు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమలలో దాతల సహకారంతో నిర్మించిన అతిథి గృహాల విషయంలో టీటీడీ బోర్డు సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది తిరుమలవ్యాప్తంగా దాతల సహకారంతో గతంలో 45 అతిథి గృహాలను నిర్మించగా వాటికి ఆయా సంస్థలు వ్యక్తుల పేర్ల ను మార్పు చేయాలని వాటి స్థానంలో ఆధ్యాత్మిక ధార్మిక పేర్లు పెట్టాలని టిటిడి బోర్డు సమావేశంలో నిర్ణయించింది ఈ క్రమంలో ముందుగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి టిటిడి బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు విరాళంతో నిర్మించిన లక్ష్మి వీపి ఆర్ అతిథి గృహం పేరును లక్ష్మీ భవన్‌గా మార్పు చేశారు. అతిథి గృహాలకు పేర్లు మార్పు విషయంలో పలువురు దాతలు ఇప్పటికే అంగీకారం తెలిపారు దీంతో మిగిలిన అతిథి గృహాలకు వ్యక్తిగత పేర్లు స్థానంలో ఆధ్యాత్మిక ధార్మిక పేర్లను పెట్టుకున్నారు.

శ్రీసిటీలో 'ఆర్ఆర్ఆర్ - వర్తులాకార ఆర్థిక వ్యవస్థ'పై సదస్సు

విశాలాంధ్ర- సత్యవేడు: స్థిరమైన వ్యర్థాల నిర్వహణ, వనరుల సామర్థ్యం ప్రాధాన్యతను నొక్కి చెబుతూ ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ శ్రీసిటీతో కలిసి శుక్రవారం రెడ్యూస్ రీయూజ్,రీసైకిల్ (ఆర్ఆర్ఆర్)- సర్క్యులర్ ఎకానమీ అనే అంశంపై శ్రీసిటీలో సదస్సు నిర్వహించింది.ఈ కార్యక్రమంలో ఏపీ పీసీబీ చైర్మన్ డాక్టర్ పి.కృష్ణయ్య,తిరుపతి సర్కిల్ ఫారెస్ట్ కన్జర్వేటర్ సి.సెల్వం,పరిశ్రమల ప్రతినిధులు,అటవీ అధికారులు, పర్యావరణ నిపుణులు పాల్గొన్నారు.సదస్సుకు హాజరైన వారికి స్వాగతం పలికిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, వర్తులాకార ఆర్థిక సూత్రాలను అవలంబించడంలో శ్రీసిటీ నిబద్ధతను పునరుద్ఘాటిం చారు.వ్యర్థాలను తగ్గించడానికి, వనరుల పరిపూర్ణ వినియోగానికి శ్రీసిట లో స్థిరమైన పారిశ్రామిక పద్ధతులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం తాము చేపడుతున్న పలు బాధ్యతాయుత వ్యర్థ నిర్వహణ చర్యలలో అత్యాధునిక రీసైక్లింగ్ కేంద్రం ఒకటిగా పేర్కొన్నారు. సుస్థిర అభివృద్ధి నమూనాను రూపొందించడానికి పైసూత్రాలను అనుసరిం చమని పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామన్నారు. కొన్ని పరిశ్రమలు వాటి వ్యర్థాలను సమీప అటవీ ప్రాంతాలు, నీటి వనరులలో పారవేస్తున్నట్లు వచ్చిన మీడియా కథనాలను ఉటంకిస్తూ, తగు దిద్దుబాటు చర్యలు చేపట్టాలని పరిశ్రమ ప్రతినిధులను కోరారు. పరిశ్రమలు సుస్థిర పర్యావ రణ వ్యవస్థలుగా ఎలా రూపాంతరం చెందుతాయి అనేదానికి శ్రీసిటీ చక్కని ఉదాహరణగా డాక్టర్ కృష్ణయ్య పేర్కొన్నారు. ఇక్కడ శుద్ధి చేయబడిన మురుగునీటిని తిరిగి ఉపయోగించడం, పారిశ్రామిక ఉప-ఉత్పత్తులను రీసైక్లింగ్ చేయడం,పునరుత్పాదక ఇంధన వినియోగం వంటి పద్ధతులను ప్రశంసించారు. అయినప్పటికీ, వ్యర్థాలను పారవేసే ఏజెన్సీలు నిబంధనలకు ఖచ్చితంగా కట్టుబడి ఉండేలా చూసుకోవడంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పులికాట్ సరస్సు పరివాహక ప్రాంతంలో శ్రీసిటీ ఉన్నందున, దాని గొప్ప జీవవైవిధ్యాన్ని పరిరక్షించడం, పచ్చదనాన్ని పెంపొందించడం పరిశ్రమలకు అదనపు బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. 'ఆర్ఆర్ఆర్ - వర్తులాకార ఆర్థిక వ్యవస్థ' కేవలం సూత్రాలు మాత్రమే కాదని, సుస్థిర భవిష్యత్తును నిర్మించుకోవడానికి అత్యంత అవసరమని డాక్టర్ కృష్ణయ్య ఉద్ఘాటిం చారు.పరిశ్రమల వ్యర్థాలను అడవులు,నీటి వనరులలో వేయడాన్ని నిరోధించడం యొక్క ఆవశ్యకతను సెల్వం నొక్కి చెప్పారు.పారిశ్రామిక వృద్ధి పర్యావరణ పరిరక్షణతో కలిసి సాగాలన్నారు. అడవుల్లో వ్యర్థాలను పారవేయడం జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యతను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు.అడవుల పెంపకం, పునరుత్పాదక ఇంధన వినియోగం,కమ్యూనిటీ వ్యర్థ నిర్వహణ ప్రాజెక్టలకు సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా ముందుకు రావాలని పరిశ్రమ వర్గాలను కోరారు. సమిష్టిగా పారిశ్రామిక అభివృద్ధి, పర్యావ రణ పరిరక్షణ మధ్య సమతు ల్యత సాధిద్దామని పిలుపునిచ్చారు.మిచిగాన్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్. సుధాకర్ జి.రెడ్డి తన వర్చువల్ ఉపన్యాసంలో సుస్థిరత , వ్యర్థాల నిర్వహణకు సంబంధించి అమలులో వున్న ప్రపంచ అత్యుత్తమ పద్ధతులను వివరించారు.శ్రీసిటీ పరిశ్రమలకు చెందిన 100 కు పైగా మానవ వనరులు, పర్యావరణం,ఆరోగ్యం భద్రత మేనేజర్లు సదస్సులో పాల్గొన్నారు.